నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


# నేను బీసీ బిడ్డను.. మీ సేవకుడిని

నమస్తే ఇంటర్వ్యూ

- అందుబాటులో ఉంటా.. అభివృద్ధి చేస్తా
- ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎన్నో పనులు చేశా
- జడ్పీ చైర్మన్‌గా ఐదేండ్లు మీ మధ్యలో ఉన్నా
- కండ్లముందున్న అభివృద్ధిని చూడండి
- బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు ఐక్యత చాటండి
- ఈ ఎన్నికల్లో మరోసారి నాకు అవకాశమివ్వండి
- నోటును నమ్ముకున్న కాంగ్రెస్‌కు ఓటుతో గుణపాఠం చెప్పండి
- మంథని గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం
- వెయ్యి కోట్లు ఇస్తానన్న సీఎం కేసీఆర్‌కు మనం గిఫ్ట్‌గా ఇద్దాం

..9లో



'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

'నేను ఈ మట్టిలోనే పుట్టిన. ఈ మట్టిలోనే పెరిగిన. చివరకు ఈ మట్టిలోనే కలుస్త. ఎమ్మెల్యే అయినా.. జడ్పీ చైర్మన్ అయినా ప్రజల మధ్యనే ఉన్న. అందరి బాగోగులు చూసిన. ఆపదొస్తే అండగా నిలిచిన. మీ సమస్యలు తీర్చిన. నా తల్లి పేరిట పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసిన. వందలాది మంది నిరుపేదల వివాహాలు జరిపించిన. పేదింటి బిడ్డల చదువులకు సాయం జేసిన. ఒక్కసారి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ఐదేండ్లు మీ కోసం పనిచేసిన. నలభై ఏండ్లలో జరుగని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో చేసి చూపిన' అని మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. బీసీ బిడ్డనైన తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ఆశీర్వదించి శాసనసభకు పంపిస్తే సేవకుడిలా పనిచేసి రుణం తీర్చుకుంటానని విజ్ఞప్తి చేశారు.

తనను గెలిపిస్తే చేయబోయే పనులు, తన ప్రచారానికి వస్తున్న స్పందన, ప్రత్యర్థి చేస్తున్న కుట్రలు ఇలా అనేక అంశాలపై తన మనోగతాన్ని ఆవిష్కరించారు.

- పెద్దపల్లి, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ)

# బీఆర్‌ఎస్‌లోకి గంట రాములు

- మంత్రి హరీశ్‌రావు సమక్షంలో చేరిన ఓదెల జడ్పీటీసీ, అనుచరులు

..12లో



పెద్దపల్లి : ఓదెల జడ్పీటీసీ గంట రాములుకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్‌ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు కేశవరావు, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



# నాలుగున్నర దశాబ్దాల వెలుగుల దివ్వె

- నేటితో ఎన్టీపీసీకి 45 ఏండ్లు పూర్తి • ఆవిర్భావ దినోత్సవం నేడే

..10లో

# 13 నియోజకవర్గాలు.. 31,80,821 మంది ఓటర్లు






- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పెరుగుదల
- కొత్తగా 3,93,272 మంది ఓటర్లు
- నెల రోజుల్లోనే 68,538 మంది నమోదు
- ఈ నెల పదో తేదీనే తుది జాబితా విడుదల
- పదకొండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికం

వివరాలు 2లో..



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 31,80,821 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. ఆ లెక్కన చూస్తే.. గత ఎన్నికకు, ఈ ఎన్నికకు భారీగా పెరుగుదల కనిపిస్తున్నది. 2018తో పోలిస్తే కొత్తగా 3.93 లక్షల పైచిలుకు ఓటర్లు నమోదు కాగా, గతంలో ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య రెండు లక్షలకు మించి ఓటర్లు పెరిగిన దాఖలాలు లేవని స్పష్టమవుతున్నది. ఈసారి కరీంనగర్, రామగుండం మినహా మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. అయితే, తుది జాబితా రావడం, నామినేషన్ల పరిశీలన ముగియడంతో అంతటా రాజకీయ వేడి కనిపిస్తున్నది.

- కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# కాంగ్రెస్ కావాలా..? 24 గంటల కరెంట్ కావాలా..?

..12లో

- ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలి
- ఆలోచించి ఓటేయాలి
- ఫ్రీ కరెంట్‌పై కుట్రలు చేస్తున్న హస్తంపార్టీకి గుణపాఠం చెప్పాలి
- మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



మంథని రూరల్: నాగారంలో స్విచ్ ఆన్ చేసి మోటర్ నుంచి వస్తున్న నీటిని పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ పుట్ట మధు

# కాంగ్రెస్ వస్తే కరెంట్ కోతలు.. ఆత్మహత్యలు

.. 12లో



గోదావరిఖని: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- రేవంత్‌రెడ్డి రైతులను బిచ్చగాళ్లలా చూస్తున్నడు
- 3 గంటల కరెంట్ చాలంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం
- రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్